క్లుప్తంగా

చెరుకు సుధాకర్‌కు చిరుమర్తి పరామర్శ



చెరుకు సుధాకర్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్ : ప్రమాదవశాత్తు జారిపడి కాలు విరిగి నకిరేకల్‌లో తన ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర నేత డాక్టర్ చెరుకు సుధాకర్‌ను సోమవారం మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరామర్శించారు. ఆయన వెంట మున్సిపల్ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, మారం వెంకట్‌రెడ్డి, పల్లె విజయ్, రాచకొండ శ్రవణ్, రాచకొండ వెంకన్నగౌడ్, గుర్రం గణేశ్, దైద పరమేషం తదితరులు ఉన్నారు.

27న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

కేతేపల్లి: మండలంలోని కొర్లపహాడ్ గ్రామంలో గల మోడల్ స్కూల్‌లో 2025–26 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు పాఠశాలలో ఈ నెల 27న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నామని పాఠశాల ప్రిన్సిపాల్ మమత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతి ప్రవేశ పరీక్ష ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 7 నుంచి 10వ తరగతిలో ప్రవేశాలకు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్ష సమయానికి 45 నిమిషాల ముందుగా విద్యార్థులు పరీక్ష కేంద్రానికి హాజరుకావాలని సూచించారు.

28న జన జాతర సభ



పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

నకిరేకల్ : కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 28న నల్లగొండలో నిర్వహించనున్న పూలే, అంబేడ్కర్ జనజాతర సభ ప్రచార పోస్టర్‌ను నకిరేకల్‌లో సోమవారం కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వంటెపాక కృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వివక్షత అధిపత్యానికి వ్యతిరేకంగా కేవీపీఎస్ కొన్నేళ్లుగా పూలే, అంబేడ్కర్ జన జాతర సభలు నిర్వహిస్తోందన్నారు. ఈ సభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి వంటెపాక వెంకటేశ్వర్లు, నాయకులు రామస్వామి, వంగూరి వెంకన్న, పాల్వాయి నర్సింహ, జమదగ్ని, ఆదిమళ్ల ప్రవీణ్, శ్రీను, లింగయ్య పాల్గొన్నారు.

భూ భారతిపై నేడు అవగాహన సమావేశం

కేతేపల్లి: మండల కేంద్రంలోని జ్యోతి ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ఉదయం 9.30 గంటలకు భూ భారతి చట్టంపై అవగాహన సమావేశం నిర్వహిస్తున్నామని తహసీల్దారు ఎస్.మధుసూదన్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ఇలా త్రిపాఠి, స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరవుతారని పేర్కొన్నారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల మండల, గ్రామస్థాయి అధికారులు, రైతులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

మార్కెట్ చైర్మన్‌కు సన్మానం



చైర్మన్ నారాయణను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

మునుగోడు: ఇటీవల చండూరు మార్కెట్ చైర్మన్‌గా ఎన్నికైన మండలంలోని పులిపలుపుల గ్రామానికి చెందిన దోటి నారాయణను ఆ గ్రామ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు సోమవారం శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కళావతి, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు యూసుఫ్‌పాష, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పుట్టపల్లి రవీందర్, ఉపాధ్యాయులు బి.రవీందర్, కె.నాగరాజు, యాదయ్య, ఉప్పలయ్య, నాగరాజు, స్వామి పాల్గొన్నారు.

ఈతవనం కాపాడాలని గీతకార్మికుల ఆందోళన

చండూరు : మండలంలోని నెర్మట గ్రామంలో కబ్జాదారుల నుంచి ఈతవనాన్ని కాపాడాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఈతవనంలో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ధనుంజయ మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేసిన ఈతవనం కబ్జాకు గురవుతున్నా ఎక్సైజ్, రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో అంజయ్య, వెంకటయ్య, నగేష్, యాదయ్య, శంకర్, శేఖర్, రాజ్‌కుమార్, సైదులు, స్వామి, అంజయ్య పాల్గొన్నారు.

నిరుపయోగంగా షాదీఖానా

- పూర్తిస్థాయి వసతులు కల్పించకుండానే గతంలో ప్రారంభం
- విద్యుత్, నీటి సౌకర్యం కరువు
- మరమ్మతులు చేపట్టాలని వినతి



తిప్పర్తిలోని షాదీఖానా భవనం



ధ్వంసమైన దర్వాజలు

తిప్పర్తి : పేద ముస్లింలు పండుగలు, పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలు నిర్వహించుకోవడానికి, ముస్లింలు సభలు, సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి తిప్పర్తి మండల కేంద్రంలో నిర్మించిన షాదీఖానా భవనం నిరుపయోగంగా ఉంది. 2012వ సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నాటి ఎమ్మెల్యే, ప్రస్తుత రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నిధులు రూ.5 లక్షలతో తిప్పర్తి మండల కేంద్రంలో షాదీఖానా భవన నిర్మాణం చేపట్టారు. ఆ తర్వాత మరికొన్ని నిధులు కేటాయించారు. అరకొర వసతులతోనే షాదీఖానా భవనాన్ని ప్రారంభించారు. విద్యుత్, నీటి సౌకర్యం లేకపోవడంతో కొన్ని రోజుల వినియోగం తర్వాత షాదీఖానా భవనాన్ని ఎవరూ పట్టించుకోకుండా వదిలేశారు.

మందుబాబులకు అడ్డా..

తిప్పర్తి మండల కేంద్రంలో నిర్మించిన షాదీఖానా భవనంలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయలేదు. నీటి సదుపాయం, కరెంటు లేదు. కాంపౌండ్ వాల్ నిర్మించలేదు. భవనానికి ఏర్పాటు చేసిన డోర్లు, కిటికీలను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. కరెంటు, నీటి సదుపాయం లేకపోవడంతో భవనాన్ని ఎవరూ వినియోగించడం లేదు. దీంతో షాదీఖానా భవనం నిరుపయోగంగా మారింది. పరిసరాల్లో కంపచెట్లు మొలిచి అధ్వానంగా మారింది. మందుబాబులకు అడ్డాగా, అశ్లీల కార్యక్రమాలకు నిలయంగా షాదీఖానా భవనం తయారైంది. ప్రస్తుతం ఈ భవనం శిథిలావస్థకు చేరుకునే ప్రమాదం ఏర్పడింది. ప్రభుత్వం స్పందించి షాదీఖానా భవనంపై ప్రత్యేక దృష్టి సారించి మరమ్మతులు చేపట్టాలని ముస్లిం మైనార్టీ సభ్యులు కోరుతున్నారు.

మరమ్మతులు చేపట్టాలి



తిప్పర్తి మండల కేంద్రంలో ముస్లిం మైనార్టీల అవసరాల కోసం గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన షాదీఖానా భవనం నిరుపయోగంగా మారింది. భవనంలో పూర్తిస్థాయిలో వసతులు లేవు. ప్రధానంగా విద్యుత్ సరఫరా, కాంపౌండ్ వాల్ లేదు. ప్రభుత్వం స్పందించి షాదీఖానా భవనానికి మరమ్మతులు చేపట్టి మళ్లీ వాడకంలోకి తేవాలి.

–ఎండీ బాబర్, ముస్లిం మైనార్టీ సభ్యుడు

ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కాంగ్రెస్

- నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి



బీఆర్‌ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. కనగల్ మండలం దోరెపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు చిన్నపాక వినోద్ తన అనుచరులతో కలిసి సోమవారం నల్లగొండలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు అని మాయమాటలు చెప్పి అందరినీ మోసం చేసిందన్నారు. రైతులకు రుణమాఫీ చేయలేదని, రైతు భరోసా పత్తా లేకుండా పోయిందన్నారు. కార్యక్రమంలో కనగల్ మండల బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు అయితగోని యాదయ్య, అయితగోని శ్రీను, చిన్నపాక మహేష్, అశోక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కల్లు గీత సంఘం ఎన్నికల షెడ్యూల్ విడుదల

నకిరేకల్ : నకిరేకల్ కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించారు. మే 5వ తేదీన ఎన్నిక జరగనుంది. అదేరోజు ఓట్ల లెక్కింపు చేసి ఫలితాలను వెల్లడించనున్నారు. సోమవారం నకిరేకల్‌లోని కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం కార్యాలయంలో జిల్లా సహకార అధికారి, జిల్లా ఎన్నికల అధికారి డి.నాగేశ్వరరావు నోటీస్ బోర్డుపై షెడూల్యల్ కాపీని అంటించి సంఘ ప్రతినిధులకు షెడ్యూల్ ప్రతులను అందజేశారు. నకిరేకల్ కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘానికి 2019 అక్టోబర్‌లో రహస్య బాలెట్ పద్ధతిన ఎన్నిక నిర్వహించారు. సంఘంలో 780 మంది ఓటర్లు ఉన్నారు. ఆనాడు అధ్యక్షుడిగా ఎన్నికైన కొండ జానయ్య పదవీ కాలం 2024 డిసెంబర్‌లో పూర్తయింది. అనంతరం పర్సన్ ఇన్‌చార్జ్‌గా జానయ్య కొనసాగుతున్నారు.

షెడ్యూల్ వివరాలు..

మొత్తం తొమ్మిది మంది పాలకవర్గ సభ్యులను రహస్య బాలెట్ పద్ధతి ద్వారా ఎన్నుకుంటారు. ఆ తరువాత అధ్యక్ష, ఇతర పాలక వర్గ కమిటీని ఎన్నుకుంటారు. తాటికల్ రోడ్డులోని సంఘం భవనంలో ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ, ఎన్నిక జరుగనుంది. ఈ నెల 25, 26, 28 తేదీల్లో నామినేషన్ల స్వీకరణ, 29న పరిశీలన అనంతరం జాబిత ప్రకటన, 30న ఉపసంహరణ, ఎన్నికల గుర్తు ప్రకటన, ఏకగ్రీవం అయితే వారి పేర్ల ప్రకటన, మే 5న ఉదయం 7 గంటల నుంచి ఒంటి గంట వరకు, పోలింగ్ ముగిసిన తరువాత ఓట్ల లెక్కింపు, ఫలితాలు వెల్లడిస్తారు.

రజతోత్సవ సభను జయప్రదం చేయాలి



నకిరేకల్ : పోస్టర్ విడుదల చేస్తున్న రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, నలగాటి ప్రసన్నరాజ్

నకిరేకల్ : వరంగల్‌లో ఈ నెల 27న తలపెట్టిన బీఆర్‌ఎస్ రజతోత్సవ బహిరంగ సభను జయప్రదం చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నేత డాక్టర్ నలగాటి ప్రసన్నరాజ్, నార్కట్‌పల్లి మాజీ ఎంపీపీ నరేందర్‌రెడ్డి కోరారు. సభ ప్రచార పోస్టర్‌ను నకిరేకల్‌లో సోమవారం వారు విడుదల చేసి మాట్లాడారు. నకిరేకల్ నియోజకవర్గంలో పార్టీలో ఎలాంటి గ్రూపులు లేవని, మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి నాయకత్వంలో అందరం కలిసి పార్టీ శ్రేణులను, ప్రజలను తరలించి సభను విజయవంతం చేస్తామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చల్లా కృష్ణారెడ్డి, నాయకులు యల్లపురెడ్డి సైదిరెడ్డి, పోల్తేముల ముత్తయ్య, ఊట్కూరి ఏడుకొండలు, చెరుకు వెంకటాద్రి, యాతాకుల సోమయ్య, గుండాల మల్లేష్, ముప్పిడి యాదయ్య, చిట్యాల రాజిరెడ్డి, కొత్త నర్సింహ, పంజాల రామలింగయ్య, శ్రీకాకోళ్ల మిధున్, చెవుగోని శంకర్, బొడ్డు వెంకన్న, చిట్టిమల్ల నర్సింహ, తండు సోములు, మహేశ్వరం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభను విజయవంతం చేయాలి

గట్టుప్పల్ : వరగంల్‌లో ఈ నెల 27న జరగనున్న బీఆర్‌ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం గట్టుప్పల్ మండల కేంద్రంలో జరిగిన బీఆర్‌ఎస్ జనరల్‌బాడీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవిపై ఉన్న శ్రద్ధ నియోజకవర్గ అభివృద్ధిపై లేదన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ మోసపూరితమైనవి అనిన అన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, మాజీ ఎంపీపీ అవ్వారు గీతాశ్రీనివాస్, బండారు చంద్రయ్య, గొరిగె సత్తయ్య, చెరుపల్లి భాస్కర్, మలిగె శ్రీశైలం, వెంకటేశం తదితరులు ఉన్నారు.



గట్టుప్పల్‌లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల

చలో వరంగల్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

మర్రిగూడ : వరంగల్‌లో ఈనెల 27న నిర్వహించనున్న బీఆర్‌ఎస్ పార్టీ రజతోత్సవ సభ వాల్ పోస్టర్‌ను సోమవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్ల యాదయ్య, చెరుకు శ్రీరాములుగౌడ్, బూరుగు నాగరాజు, వట్టికోటి శేఖర్, పోలె సైదులు, ఎండి.గౌస్, రఘు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా సార్వత్రిక సమ్మె

కేతేపల్లి: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా మే 20న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. సోమవారం కేతేపల్లిలో నిర్వహించిన సీఐటీయూ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను రద్దు చేసి వారి హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని, గ్యాస్, పెట్రోల్ ధరలు పెంచడంతో పేద, మధ్య తరగతి ప్రజల జీవనం భారంగా మారిందని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ మండల కన్వీనర్ ఆదిమళ్ల సుధీర్, తాళ్ల సైదులు, ఎడ్ల తానూష, ముత్తమ్మ, బొజ్జ ఎల్లమ్మ, మాదాను సునీత, పూలమ్మ పాల్గొన్నారు.

విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి



నల్లగొండ టౌన్ : కతాల్‌గూడలో బడి బాట ర్యాలీలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



నకిరేకల్ : బాబాసాహెబ్‌గూడెంలో బడి బాట కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు



చిట్యాల: పేరేపల్లిలో బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు



కేతేపల్లి: కొత్తపేటలో బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

నల్లగొండ టౌన్: నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ దండంపల్లి సరోజ కోరారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు కతాల్‌గూడ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి ఆధ్వర్యంలో వార్డు పెద్దలతో కలిసి అర్బన్ కాలనీలో బడి బాట ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం విద్య ఉండడం పేద విద్యార్థులకు వరం లాంటిదన్నారు. కార్యక్రమంలో దండంపల్లి సత్తయ్య, కంకనాల నాగిరెడ్డి, పజ్జూరి పరమేష్, ఎస్.కె.రఫీ, ఉపాధ్యాయులు చాంద్‌బీ, కె.రాణి, రాజశేఖర్, భవాని, మధు, రమాదేవి, మమత పాల్గొన్నారు.

పేరేపల్లిలో బడిబాట

చిట్యాల: మండలంలోని పేరేపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు సోమవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రత్యేకతలతో కూడిన ప్రచార కరపత్రాలను ఇంటింటికీ వెళ్లి అందజేశారు. బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాండు, సైదులు, రమాదేవి, యువజన సంఘం ప్రతినిధి అంతటి ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేటలో బడిబాట

కేతేపల్లి: బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరుతూ సోమవారం మండలంలోని కొత్తపేట గ్రామంలో ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, ప్రభుత్వం కల్పిస్తున్న వసతులపై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రాచకొండ నాగమణి, జెడ్పీ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల హెచ్‌ఎంలు వి.రాధాకృష్ణామాచార్యులు, సంధ్య, లత ఉపాధ్యాయులు నాగయ్య, సైదులు, శంకరయ్య, గోవర్ధన్, శ్రీలత, సమీనాబేగం, వెంకటయ్య, మౌనిక పాల్గొన్నారు.

నకిరేకల్ : మండలంలోని నోముల, ఓగోడు, వల్లాభాపురం, బాబాసాహెబ్‌గూడెం ప్రాథమిక పాఠశాలల ఆధ్వర్యంలో సోమవారం బడి బాట ర్యాలీలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఎంఈఓ మేకల నాగయ్య, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఇంటింటికీ వెళ్లి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. ఆయా కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయురాలు శ్రీవాణి, ఉపాధ్యాయులు పారిజాత, ఎంఎంసీ చైర్మన్లు పాల్గొన్నారు.

కుట్టు మిషన్లు అందజేత

చిట్యాల: మండలంలోని నేరడ గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ స్నేహ ఆధ్వర్యంలో పదిహేను కుట్టు మిషన్లను సోమవారం ఆ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ జిల్లా గవర్నర్ రేపాల మదన్‌మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లులకు ఉచితంగా కుట్టు శిక్షణ ఇవ్వడంతోపాటు కుట్టు మిషన్లను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు చిలుకూరి రామకృష్ణ, మామిడి పద్మ, సరళ, శారద, చంద్రావతి, విజయలక్ష్మి, ఇందిర, హెచ్‌ఎం నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆత్మీయ భరోసాకు నిబంధన తొలగించాలి

కట్టంగూర్ : ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఏడాదిలో కనీసం 20 రోజుల ఉపాధి హామీ పనిచేయాలనే నిబంధనను తొలగించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని ఇస్మాయిల్‌పల్లి, పామనగుండ్ల గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఉపాధి కూలీల వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు. ఉపాధి కూలీలకు గతంలో మాదిరిగా సమ్మర్ అలవెన్స్ అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొజ్జ చినవెంకులు, నాయకులు మాద సైదులు, యాద ఉమ, భాస్కర్‌రెడ్డి, నాగమణి, మేడబోయిన యాదయ్య, మంగమ్మ, లక్షమ్మ పాల్గొన్నారు.

సామూహిక సీమంతాలు, అన్నప్రాసనలు



రామగిరి(నల్లగొండ): సీమంతం చేస్తున్న సీడీపీఓ హరిత



మునుగోడు: ఇప్పర్తి గ్రామంలో అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ లావణ్య

రామగిరి(నల్లగొండ): చిన్నారుల్లో పౌష్టికాహార లోపాన్ని తగ్గించాలని సీడీపీఓ హరిత అన్నారు. పోషణ పక్షంలో భాగంగా నల్లగొండ మండల స్థాయి సమావేశం సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి సీడీపీఓ హరిత ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కూరగాయల్లో పోషకాలు అధికంగా లభిస్తాయని అన్నారు. తహసీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ గర్భిణులు, చిన్నారుల్లో పోషణ లోపం తగ్గేలా అంగన్‌వాడీ సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు, సీమంతాలు పోషకాహార ఎగ్జిబిషన్ నిర్వహించారు. కార్యక్రమంలో రాములబండ పీహెచ్‌సీ ఇన్‌చార్జ్, మెడికల్ ఆఫీసర్ నర్మద, హెల్త్ సూపర్‌వైజర్ పద్మ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పద్మ, స్వరూప, అంగన్‌వాడీ టీచర్లు, తల్లులు పాల్గొన్నారు.

చండూరు : మున్సిపాలిటీలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్త్రీల వైద్య నిపుణురాలు బ్లెస్సీ సంధ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ యాదమ్మ ఆధ్వర్యంలో సోమవారం సామూహిక సీమంతాలు, అన్నప్రాసనలు చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్త్ సూపర్‌వైజర్ విజయకుమారి, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్‌లు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : మండలంలోని అక్కెనపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పోషణ ఆహారంపై గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ అంజలి, అంగన్‌వాడీ టీచర్లు ప్రభావతి, పద్మ, అనిత, హైమా తదితరులున్నారు.

మునుగోడు: గర్భిణులు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రాల్లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సీడీపీఓ లావణ్య సూచించారు. పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా సోమవారం మడలంలోని కిష్టాపురం, ఇప్పర్తి గ్రామాల్లో బాలింత, గర్భిణులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన బిడ్డ, పుట్టబోయే బిడ్డలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏసీడీపీఓ వెంకటమ్మ, సూపర్‌వైజర్ నాగమణి, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

పెరుగుతున్న నీటిమట్టం

- శాలిగౌరారం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 21 అడుగులు
- ప్రస్తుతం 6 అడుగులు



శాలిగౌరారం ప్రాజెక్టు



రాచకాల్వ ద్వారా ప్రాజెక్టులోకి వస్తున్న వరద

శాలిగౌరారం: జిల్లాలో మధ్యతరహా ప్రాజెక్టుల్లో ఒకటైన శాలిగౌరారం ప్రాజెక్టు నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. మూసీ నదిలోని వరదనీటిని శాలిగౌరారం ప్రాజెక్టులోకి రాచకాల్వ ద్వారా మళ్లించేందుకు పల్లివాడ హెడ్ రెగ్యులేటర్ వద్ద మూసీనదిపై ఉన్న ఆనకట్ట ఎస్కేప్ తూములకు నూతనంగా షట్టర్లు బిగించారు. దీనికి తోడు ఆయకట్టు రైతులు శ్రమదానాలు చేస్తూ రాచకాల్వలో చెత్తచెదారాన్ని తొలగిస్తుండడంతో ప్రాజెక్టులోకి వరదనీరు వచ్చి చేరుతోంది.

ఎగువ కాలువల్లోకి నీటిని నిలిపివేయడంతో..

శాలిగౌరారం ప్రాజెక్టు 1200 ఎకరాల విస్తీర్ణంలో 21 అడుగుల నీటిసామర్థ్యంతో 5వేల ఎకరాల ఆయకట్టు కలిగి ఉంది. యాసంగి పంటకు నీరందించే క్రమంలో ప్రాజెక్టు నీటిమట్టం పూర్తిగా పడిపోయి రెండు వారాల క్రితం డెడ్ స్టోరేజీకి చేరుకోవడంతో ప్రాజెక్టు ప్రధాన తూముల నుంచి సాగునీరు బయటకు వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. ఈ క్రమంలో మూసీనది నుంచి దిగువకు వరదనీరు రావడం, పల్లివాడ ఆనకట్ట నుంచి రాచకాల్వకు వరదనీటిని మళ్లించడంతో వారం రోజులుగా ప్రాజెక్టులోకి వరదనీరు వచ్చి చేరుతుండడంతో ప్రస్తుతం ప్రాజెక్టు నీటి మట్టం 6 అడుగులకు చేరుకుంది.

మత్తడి దూకుతున్న అనుసంధాన చెరువులు

శాలిగౌరారం ప్రాజెక్టులోకి నీరువచ్చే ప్రధాన రాచకాల్వకు రామన్నపేట, నార్కట్‌పల్లి, శాలిగౌరారం మండలాల్లో పలు చెరువులు, కుంటలు అనుసంధానమై ఉన్నాయి. కాల్వ పరిధిలో ఆయా మండలాల చెరువులు, కుంటలు పూర్తిస్థాయిలో నీటితో నిండడంతో శాలిగౌరారం మండలంలోని ఎన్‌జి కొత్తపల్లికి చెందిన కందికుంట, గారెకుంట ఫీడర్‌చానల్, చెరువులు పూర్తిస్థాయిలో నిండి అలుగులు పోసి, ఆ వరద నీరు శాలిగౌరారం ప్రాజెక్టులోకి వచ్చి చేరుతోంది. దీంతో ప్రాజెక్టు నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది.

ప్రాజెక్టును అభివృద్ధి చేయాలి



శాలిగౌరారం ప్రాజెక్టులోకి వరదనీరు వచ్చే రాచకాల్వతోపాటూ ప్రాజెక్టును ప్రభుత్వం పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలి. రాచకాల్వపై ఉన్న తూములకు షట్టర్లు బిగించడంతోపాటూ నీటి వృథాను అరికడితే ప్రాజెక్టులోకి నిత్యం వరద నీరు వచ్చి ఆయకట్టుకు సాగునీటి ఇబ్బంది ఉండదు.

–చామల వెంకటరమణారెడ్డి, రైతు, రామగిరి

నీటిని ప్రాజెక్టులోకి మళ్లిస్తున్నాం



శాలిగౌరారం ప్రాజెక్టులోకి మూసీ నది నుంచి వరద నీటిని మళ్లించేందుకు పల్లివాడ ఆనకట్టకు ఉన్న ఎస్కేప్ తూములకు కొత్త షట్టర్లను ఏర్పాటు చేశాం. తుర్కపల్లి వద్ద షట్టర్ల నిర్మించి నీటిని ప్రాజెక్టులోకి మళ్లిస్తున్నాం. ప్రాజెక్టులో పూర్తిస్థాయి నీటిమట్టానికి తీసుకురావడమే లక్ష్యం.

–సత్యనారాయణ, ఇరిగేషన్ డీఈ, శాలిగౌరారం ప్రాజెక్టు

పాఠశాల వార్షికోత్సవం



మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయుడు లచ్చిరాం

మర్రిగూడ : మండలంలోని దామెరభీమనపల్లి ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు అలరించారు. అదేవిధంగా గ్రామంలో ముందస్తు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉదావత్ లచ్చిరాం, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మల్లమ్మ, ఉపాధ్యాయులు మంజులత, కొండ శ్రీనివాస్, మీనాకుమారి, అమనా పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ పట్టణ సమీపంలోని కేశరాజుపల్లి దళితవాడలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామస్తులు సోమవారం మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్‌కు వినతి పత్రం అందజేశారు. దళితవాడ సమీపంలో డ్రెయినేజీ మురుగు నిలిచి దోమలు, పందులు వస్తున్నాయని తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో బొజ్జ రవికాంత్, బొజ్జ సైదులు, బొజ్జ లింగస్వామి, సురేష్ ఉన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్తులు

బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని వినతి

రామగిరి (నల్లగొండ): ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని కోరుతూ ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో డీఆర్‌ఓ అశోక్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల శివకుమార్, వినోద్‌చారి, అల్లంపల్లి కొండన్న, సింగం లక్ష్మీనారాయణ, బాకి తరుణ్, నవీన్, సురేందర్ నాయక్, ప్రవీణ్‌లు ఉన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న నాయకులు